

ప్రజాజ్యోతి
ఖమ్మం
సోమవారం 25-3-2024 పేజీలు : 6

## బీఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పనున్న ధూపాటి భద్రరాజు ?

**తల్లాడ, మార్చి 24 (ప్రజా జ్యోతి న్యూస్):**



తల్లాడ పట్టణానికి చెందిన ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ధూపాటి భద్ర రాజు గత కొన్ని రోజులుగా బిఆర్ యస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇటీవల ఆ పార్టీ చేపట్టిన కార్యక్రమాల్లో హాజరు కావడం లేదు. గత 30 ఏళ్ల నుండి మొదట నుంచి టీడీపీలో ఉండి 2001 సంవత్సరంలో తల్లాడ మేజర్ గ్రామ పంచాయతీ వార్డు మెంబెర్ గా గెలిచి ఉపసర్పంచ్ గా అయ్యారు. 2009 నుంచి సత్తుపల్లి నియోజకవర్గంకి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య వచ్చినప్పుడు నుంచి వారి ముఖ్య అనుచరుడుగా గత 15 సంవత్సరాలుగా ఉన్నారు.రెండు పర్యాయలు టీడీపీ మండల అధ్యక్షులుగా ధూపాటి భద్రరాజు ఉన్నారు. గతంలో సత్తుపల్లి నియోజకవర్గం లో మూడు సార్లు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య గెలుపు కోసం కృషి చేశారు.ఆ తరువాత టీడీపీ నుంచి బి ఆర్ యస్ పార్టీ లోకి మాజీ ఎమ్మెల్యే సండ్ర తోనే పార్టీ మారారు. 2018 నుంచి 2023 వరకు వైరా వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గా 3 సార్లు పదవి ఐదేళ్ల వరకు పనిచేశారు.

## ఘనంగా జాయ్ కిడ్స్ 9వ, వార్షికోత్సవ వేడుకలు



ఖమ్మం కల్చరల్ మార్చి 24 ప్రజా జ్యోతి ఖమ్మం ముస్తఫా నగర్ లోని జాయ్ కిడ్స్ స్కూల్ 9వ వార్షికోత్సవ వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల లో చిన్నారుల భిన్నమైన నృత్యాలు

2






# ఎదురుచూపులేనా...

- జాడలేని 'ప్రజాపాలన' డేటా ఎంట్రీ చార్జీలు
- సగానికిపైగా ప్రైవేటు ఆపరేటర్లే
- ఒక్కో దరఖాస్తుకు రూ.5 నుంచి రూ.15 చొప్పున చెల్లింపు
- ఆపరేటర్ల ఎదురుచూపు

**కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ప్రజలకు సంక్షేమ పథకాల అమలు కోసం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించింది. కాని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుకు సంబంధించిన డేటా ఎంట్రీ చార్జీల డబ్బుల కోసం ఆపరేటర్లు మూడు నెలలుగా ఎదురుచూస్తున్నారు. మహబూబాబాద్ జిల్లాలో గత ఏడాది డిసెంబరు 28 నుంచి ఈ జనవరి 6 వరకు ఎనిమిది రోజులపాటు అన్ని గ్రామాల్లో 543 సభలను నిర్వహించి 87 బృందాలు, 2,610 సిబ్బందితో దరఖాస్తులను స్వీకరించారు.**

ఖమ్మం మార్చి 24 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ప్రజలకు సంక్షేమ పథకాల అమలు కోసం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రజాపాలన దరఖాస్తులను స్వీకరించింది. కాని దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదుకు సంబంధించిన డేటా ఎంట్రీ చార్జీల డబ్బుల కోసం ఆపరేటర్లు మూడు నెలలుగా ఎదురుచూస్తున్నారు. ఈ దరఖాస్తుల స్వీకరణ చివరితేదీ కంటే ఒకరోజు ముందు జనవరి 5న జిల్లా కలెక్టరేట్‌లో అప్లికేషన్లను ఆన్‌లైన్‌లో నమోదు చేసే విషయంపై జిల్లా వ్యాప్తంగా 250 మంది కంప్యూటర్ ఆపరేటర్లకు మాస్టర్ శిక్షకులచేత ట్రైనింగ్ సైతం ఇచ్చారు. ఇలా శిక్షణ పొంది వారు ఆయా మండలాల్లోని తహసీల్దార్, ఎంపీడీవో, మున్సిపాలిటీ కార్యాలయాల్లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణనిచ్చారు. ఈ దరఖాస్తుల ఆన్‌లైన్ నమోదును మండలాల్లో తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మునిసిపాలిటీల్లో కమిషనర్లు పర్యవేక్షించారు.

**ఒక్కో దరఖాస్తుకు రూ.5, రూ.15 చెల్లింపు**

ప్రజాపాలన దరఖాస్తుల్లో ఒక్కో అప్లికేషన్‌ను ఆన్‌లైన్‌లో నమోదు చేసినందుకు ప్రభుత్వ సిబ్బందికి రూ.5ల చొప్పున, ప్రైవేటు ఆపరేటర్లకు రూ.15ల చొప్పున చార్జీలు చెల్లిస్తామని అధికారులు ఆపరేటర్లకు తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఆపరేటర్లకు ప్రతీ ఒక్కరికి వ్యక్తిగత లాగ్ ఇన్ ఐడీ, పాస్‌వర్డ్‌లను జారీ చేశారు. వారి లాగ్‌ఇన్‌లో దరఖాస్తులోని వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. దరఖాస్తులు భారీ సంఖ్యలో రావడం సమయం తక్కువగా ఉండడంతో జిల్లాలో సగానికిపైగా అప్లికేషన్లను ప్రైవేటు ఆపరేటర్లే నమోదు చేశారు.

కంప్యూటర్ పరిజ్ఞానం ఉన్న నిరుద్యోగులు పలువురు తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు తమ వ్యక్తిగత లాప్‌టాప్‌లు, కంప్యూటర్లను తీసుకువచ్చి దరఖాస్తుల నమోదు చేయగా కొందరు ఇంటికి తీసుకువెళ్లి ఎంట్రీ చేశారు. ఒక్కో ఆపరేటర్ రోజుకు వంద దరఖాస్తుల చొప్పున ఆన్‌లైన్ చేశారు. ఇతర దరఖాస్తులను ప్రత్యేకంగా ఎక్సెల్ షీట్‌లో నమోదు చేసి పంపించారు.

**నమోదులో హడావిడి.. చార్జీల చెల్లింపుల్లో జాప్యం**

ప్రజాపాలన దరఖాస్తుల నమోదులో ఉన్న హడావుడి చార్జీల చెల్లింపులో కనిపించడంలేదు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆగమేఘాల మీద ప్రైవేటు ఆపరేటర్లతో వారం, పది రోజులపాటు నిరంతరం అధికారులు పనులు చేయించారు.

# ఘనంగా జాయ్ కిడ్స్ 9వ, వార్షికోత్సవ వేడుకలు




ఖమ్మం కల్చరల్ మార్చి 24 ప్రజా జ్యోతి
ఖమ్మం ముస్తఫా నగర్ లోని జాయ్ కిడ్స్ స్కూల్ 9వ వార్షికోత్సవ వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల లో చిన్నారుల భిన్నమైన నృత్యాలు అందరిని అలరించాయి. ముఖ్యంగా సంప్రదాయ బద్ధంగా చిన్నారి రిషిత ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అందరినీ మంత్రముగ్ధుల్ని చేసింది. ఈ సందర్భంగా స్కూల్ నిర్వాహకులు వాకా సుధీర్ రెడ్డి, డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ మీ అందరి సహకారంతో నవ వసంతాలు దిగ్విజయంగా పూర్తి చేసుకున్నందుకు సంతోషంగా ఉందన్నారు. స్కూల్ నిర్వహణ బాధ్యతగా క్రమశిక్షణగా ముందుకు సాగటంలో ప్రిన్సిపల్ బి సరిత రెడ్డి మరియు ఉపాధ్యాయుల పాత్ర వెలకట్టలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా తుంబురు దయాకర్ రెడ్డి మరియు డివిజన్ నాయకులు లక్ష్మీ మనోహర్, ప్రతిభారెడ్డి, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్ పాల్గొన్నారు.










# అలరించిన సప్త కళా సమ్మేళనం






**ఖమ్మం కల్చరల్ మార్చి 24 ప్రజా జ్యోతి.**
ఖమ్మం భక్త రామదాస్ కళాక్షేత్రంలో క్షేత్రంలో ఆదివారం రాత్రి ఫైర్ ప్రార్ధవిక%ఄ%పండు ఎంటర్టైన్మెంట్ వారి సమర్పించిన సప్త కళా సమ్మేళనం ప్రేక్షకులను అలరించింది. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శన ప్రారంభించారు.సప్తకళల సమ్మేళనం... ప్రదర్శనలో భాగంగా గరగం సురేష్ గారిచే గరగం ప్రదర్శన - చెన్నై ఫుట్బాల్ ప్రదీప్ గారిచే ఫుట్బాల్ ప్రదర్శనలు - చెన్నైఫోర్ లెగ్ డ్యాన్స్ ప్రదర్శన వరుణ్ గారిచే మిమిక్రీ ప్రదర్శన ఫోర్గ్ బాబు గారిచే డబుల్ హెడ్ డ్యాన్స్ హైదరాబాద్ హెలోమ్యాన్ ప్రదర్శన ఫైర్ ప్రార్ధవిక భరతనాట్యం ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ఫైర్ రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించటం జరిగింది. ఈ సమావేశనికి ముఖ్య అతిథులుగా కళాపరిషత్ అధ్యక్షులు కళాసారది డాక్టర్ నాగబతిని రవి,మిత్ర గ్రూప్ ఖమ్మం, చైర్మన్ కురువెళ్ళ ప్రవీణ్ కుమార్ విశిష్ఠ అతిథులు ఖమ్మం కళాపరిషత్ ప్రధాన కార్యదర్శి, డా? వేల్పుల విజేత, గుర్రం కాంతారావు చల్లా శేషగిరి రావు , వంగా సాంబశివ రెడ్డి , మొగిలి శ్రీనివాస రెడ్డి చైర్మన్, ఎం.ఎస్.ఆర్ కన్స్ట్రక్షన్స్ కాళ్ల పాపారావు గారు, తెలంగాణ ఏజెన్సీస్, ఖమ్మం డా? జి.శ్యాం కుమార్ గారు, ఊపిరితిత్తులు, శ్వాసకోశ %ఄ% షుగర్ వ్యాధి నిపుణులు కొదుమూరు రమేష్ బాబు గారు, శ్రీరామ్ కలెక్షన్స్ %ఄ% ఛబ్బీ చీక్స్ అధినేత టి. వెంకటేశం గారు, రిటైర్డ్ ఏడి, మైన్స్ డిపార్ట్మెంట్ సభాధ్యక్షులు. ఆత్మీయ అతిథులు : జల్లా లక్ష్మీ నారాయణ గారు, జాబిశెట్టి పాపారావు అడ్వకేట్, విజ్ఞ స్కూల్ కరస్పాండెంట్ బొల్లు సైదులు వెంటక సాయి దుర్గ ఎస్టేట్స్ వ్యాఖ్యాత : కళావాచస్పతి జి.రవీంద్రలు పాల్గొన్నారు



## ఘనంగా హీరో రామ్ చరణ్ పుట్టినరోజు వేడుకలు

**ఖమ్మం మార్చి 24 ప్రజాజ్యోతి**



గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన వేడుకలలో భాగంగా ఖమ్మం జిల్లా చిరంజీవి యువత రామ్ చరణ్ యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చిరంజీవి యువత అధ్యక్షులు గుండాల వీరేష్ గౌడ్ , పవన్ కళ్యాణ్ సేవ సమితి సాదిక్ లు మాట్లాడుతూ ఇంత పెద్ద ఎత్తున ఏర్పాటు చేసిన ఫ్యాన్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామ్ చరణ్ యువత అధ్యక్షులు కొమ్ము విజేత , సైదులు , పవన్ , చింటు , ప్రదీప్ , బబ్లూ ఫ్యాన్స్ పాల్గొన్నారు.

# మనుషుల మధ్య శాంతి సమానాత్వాలు వికసించాలి




**తిరుమలాయపాలెం, మార్చి 24, ప్రజా జ్యోతి,**
మనుషుల మధ్య శాంతి సమానత్వాలు వికసించాలని ఏసుక్రీస్తు బోధలు మానవాళికి నేర్పిస్తున్న సందేశం అని పాస్టర్ రెవ ఎస్ జార్జ్ ఏసుక్రీస్తును కొనియాడారు. మట్టల ఆదివారము సందర్భంగా తిరుమలాయపాలెం సి ఎస్ ఐ పరిశుద్ధ దేవాలయపు సంఘ సభ్యులందరూ ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రచారం చేస్తూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు అనంతరం దేవాలయంలో పాస్టర్ జార్జి వాక్యోపదేశం చేస్తూ గాడిద ప్రజల బరువులు, భారాన్ని మోసే సాధనంగా ఉపయోగించే వారిని ఏసుక్రీస్తు కూడా ఈ ప్రజల పాప భారాన్ని సిలువపై మోసి ప్రజల పాపాల కొరకై ప్రాణం పెట్టారని దానికి సాదృశ్యం గానే ఏసుక్రీస్తు సిలువ వేయబడటానికి ముందు గాడిదపిల్లపై ఊరేగటం జరిగిందని ప్రజల పాప భారాన్ని మోసి పాప విముక్తులను చేయడానికి భారం మోయుచున్న సమస్త జనులారా నా యొద్దకు రండి నేను మీకు విశ్రాంతి కలుగుచేతును అని సెలవిస్తున్నాడని ఆయన చెంతకు చేరు వారిని ఎంత మాత్రమూ తోసివేయడని ఆయనను ఆశ్రయించి శాంతిని పొందాలని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో ఫాస్ట్రేట్ సెక్రటరీ పదముత్తుం కిరణ్ కుమార్, సెక్రటరీ కొప్పుల రాజేష్, సండే స్కూల్ పిల్లలు, యువనస్తులు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు వైన్ షాపుల మూసీవేత

**కారేపల్లి, మార్చి 24 ప్రజాజ్యోతి:**
హోలీపండుగను పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ఆదేశాలమేరకు సోమవారం మండలంలోని వైన్ షాపులను సీజ్ చేస్తున్నట్లు కారేపల్లి ఎక్సైజ్ సర్కిల్ సీఐ ప్రశాంతి తెలిపారు. కారేపల్లి ఎక్సైజ్ కార్యాలయంలో ఆదివారం ఆమె మాట్లాడుతూ కారేపల్లి ఎక్సై జ్ పరిధిలోని కారేపల్లి, కామేపల్లి,ఎన్కూర్ మండలాల పరిధిలోని అన్ని వైన్ షాప్ లను అదివారం రాత్రి సీజ్ చేయడం జరుగుతందని, తిరిగి మంగళవారం ప్రారంభించడం జరుగుతుందని ఆమె తెలిపారు.బయట మద్యం విక్రయాలుచేసే వారిపై కఠినచర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

# ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం సంబరాలు

**కొణిజర్ల మార్చి 24 ప్రజాజ్యోతి**



కొణిజర్ల మండలం స్థాయి లో క్షయ వ్యాధి గ్రస్తులకు సేవలకు గాను ఉత్తమ ఆశా కార్యకర్త గా కోపెల అరుణ (లాలాపురం)నీ ఎంపిక చేశారు. గత సంచరంవరకు ఈ గ్రామం లో సుమారు ఐదుకు పైగా క్షయ వ్యాధి గ్రస్తులు నమోదు అయ్యేయి.కానీ గత ఆరు నెలలు గా ఒక్క కేస్ నమోదు కాలేదని కొణిజర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.రాధాకృష్ణ ఒక ప్రకటన లో తెలియ జేశారు.ముందుగానే అనుమానిత టిబి వ్యాధి గ్రస్తుల ను గుర్తించి పరీక్షలు చేయించడం,పూర్తి స్థాయి చికిత్స తీసుకునే వరకు రోగుల వెన్నంటే ఉండడం,వ్యాధి గ్రస్తుల ఇళ్ళ లో కుటుంబ సభ్యులు అందరికీ పరీక్షలు చేయించడం వల్లనే లాలాపురం టీబి రహిత గ్రామంగా అవతరించ బోతోందని హర్షం వ్యక్తం చేసారు.

# వెంకటా తండాలో హోలీ సందడి



**కారేపల్లి, మార్చి 24, ప్రజాజ్యోతి:**
సింగరేణి మండల పరిధిలోని పలు గ్రామపంచాయతీలో ఆదివారం హోలీ సంబరాలు అంబరాన్నంటాయి. పండగ సందర్భంగా వెంకట్యా తండాలో లంబాడి సాంప్ర దాయ పద్ధతులకు అనుగుణంగా మహిళలు డప్పు నృత్యాలు చేసుకుంటూ రంగులు చల్లుకుంటూ ఎంతో ఉల్లాసంగా ఉత్సాహంగా హోలీ వేడుకలు జరుపుకున్నారు. ఇకపోతే చిన్నారులు, యువకులు రహదారులపై నడుచుకుంటూ కేరింతలు కొడుతూ నృత్యాలు చేస్తూ తమ ఆనందోత్సవాలు రంగ రంగ వైభవంగా జరుపుకున్నారు.యువత వీధుల్లో తిరుగుతూ సవాసగాళ్లను రంగుల్లో ముంచెత్తారు. బైక్ ల మీద కేరింతలు చేస్తూ యువకులు సందడి చేశారు. పండుగ సందర్భంగా గిరిజన తండాల్లో హోలీ సంబరాలు హోరెత్తించాయి. గ్రామాల్లో హోలీ పండుగలో భాగంగా మహిళలు బంజార నృత్యాలు ఆలరించారు. డప్పు చప్పుళ్లకు నృత్యం చేశారు. లంబాడీల ఐక్యవేదిక (లైవ్) జిల్లా ఇన్చార్జి బాలునాయక్ హోలీ పండుగను పురస్కరించుకొని గ్రామంలోని నాయకులకు, యువకులకు, మహిళలకు హోలీ శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని నాయక్, కార్భారీ లు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు..

# మండల పరిధిలోని ఘనంగా భగత్ సింగ్ వర్ధంతి

**కొణిజర్ల మార్చి 24 ప్రజాజ్యోతి:**
మండల పరిధిలో గల చిన్న మునగాల గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం సిపిఎం గ్రామ శాఖ,డివైఎఫ్ఐ కార్యకర్తల ఆధ్వర్యంలో కాగడాలతో ప్రదర్శన చేసి అనంతరం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా సిపిఎం కొణిజర్ల మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మాట్లాడుతూ, నాడు భారత స్వాతంత్ర ఉద్యమాన్ని మరింత వేగవంతం చేసి, విప్లవాన్ని ముందుకు తీసుకపోవడం కొరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్లలు పార్లమెంట్ మీద బాంబులు వేసి కావాలనే ప్రభుత్వానికి దొరికి . ఈ దేశానికి స్వాతంత్రం కావాలని బ్రిటిష్ కబంధహస్తాల నుంచి భారతదేశాన్ని రక్షించుకోవడం కోసం ఉద్యమాన్ని ఉదృతం చేశారు అని అన్నారు. అంతటి ప్రాణ త్యాగ సాహసోపేత చర్యకు పూనుకోవడం జరిగిందని . అయినప్పటికీ మీరు చేసిన ఈ మీరు చేసిన ఈ చర్యకు మీకు ఉరిశిక్ష పడుతుంది అని బ్రిటిష్ ప్రభుత్వం తీర్పు చెప్పినప్పుడు, భారతదేశ దాస్య శృంకలాల నుండి విడిపించుట కొరకు, తాను మరణించడానికి కూడా సిద్ధమేనని భగత్ సింగ్ ఆనాడు నినదించాడు. అదేవిధంగా ఉరి తీసే నాటికే ఉరితాడును ముద్దు పెట్టుకుని "ఇంక్విలాబ్ జిందాబాద్" అని నినాదాలు ఇస్తూ



ఉరికొయ్య లకు వెలాడినారు . నేడు మరొకసారి భారతదేశం మతోన్మాదుల కబంధహస్తాల్లో పోబోతుంది. వారి బారి నుంచి ఈ దేశాన్ని రక్షించే దాని కొరకు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల స్ఫూర్తితో మతోన్మాదం మీద మనం ఈనాడు పోరాడాలని ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. ప్రగతిశీల శక్తుల మైన మనం వారి కుట్రలను తిప్పి కొట్టి. ఈ దేశాన్ని రక్షించుకోవలసిన బాధ్యత కచ్చితంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో చెరుకుమల్లి మోహన్ రావు, కంపసాటి కరుణాకర్, పాపగంటి కోటేశ్వరరావు, కంపసాటి నాగేశ్వరరావు, కొప్పుల మధు, కంపసాటి శివ, గమిడి నరేష్, పాపగంటి జయ, తుపాకుల బిక్షం, తదితరులు పాల్గొన్నారు.

# నా జీవితం కన్నా దేశం గొప్పది అన్న మహనీయుడు భగత్ సింగ్

**- భగత్ సింగ్ వర్ధంతి సభలో మాస్ లైన్ నాయకుడు - కమ్మ కోమటి నాగేశ్వరరావు**

**తిరుమలయపాలెం, మార్చి 24, ప్రజాజ్యోతి :**
నన్ను ఉరికంభం నుంచి తప్పించేందుకు కన్న తండ్రిగా మీరు పడుతున్న తపనకు కొడుకుగా సంతోషపడతానేమో కానీ ఈ దేశం పౌరుడిగా మాత్రం సిగ్గుపడతానని, మీ కొడుకుని అయినందుకు మీ ఆశల్ని ఆకాంక్షల్ని గౌరవిస్తాను. కానీ మీ కన్న ముందు ఈ మాతృభూమి రుణం తీర్చుకునేందుకు హక్కు నాకు లేదంటారా అని భగత్ సింగ్ అన్నారు. భగత్ సింగ్, రాజగురు, సుగ్దేవుల 93వ వర్ధంతి సందర్భంగా పిండిప్రోలు , కాకరవాయి గ్రామంలో పి వై ఎల్ మండల కార్యదర్శి పరిక పల్లి మధు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ (ప్రజాపంథా) జిల్లా నాయకుడు కామ్రేడ్ కమ్మ కోమటి నాగేశ్వరావు పాల్గొని మాట్లాడుతూ నేను బ్రిటిష్ వాళ్లపై చేసిన దాడిని నేరముగా భావించటం లేదని అందుకే నేనెప్పుడూ నిర్దోషిగా నిరూపించుకునేందుకు కోర్టులో వాదించేందుకు అంగీకరించలేదని నాన్న నా జీవితం మన దేశం కన్నా విలువైనది ఏమి కాదు అసలు ప్రతి యువకుడి జీవితం కూడా ఇలా మాతృభూమికే సమర్పణ చేయాలని నమ్ముతాను అని భగత్ సింగ్ అన్నాడని కమ్మ కోమటి నాగేశ్వరావు అన్నారు ఎన్ని ప్రతిఘటలననైనా ఎదుర్కోవాలి అలాంటి ప్రగతి కోసం నిలబడే ఏ వ్యక్తి అయినా కాలం తీరిన మత విశ్వాసాల్ని సవాల్ చేయాలని నాకు తెలుసు నా మెడకు ఉరితాడు బిగించడమే జీవితంలో ఆఖరి క్షణం అయినా ఒక లక్ష్యం కోసం పోరాడిన జీవితానికి అలాంటి ముగింపు గర్వకారనమే కానీ దయనీయం కాదు ఎలాంటి స్వార్థం లేకుండా, ఎలాంటి పారితోషకం ఆశించకుండా నా జీవితాన్ని దేశ స్వతంత్రం కోసం అర్పించాననే సంతృప్తితో, చిరునవ్వుతో మృత్యువును ఆహ్వానిస్తున్నాను మానవాళికి సేవ చేయడానికి



పీడితులకు విముక్తిని కల్పించడానికి యువతరం ముందుకు వచ్చినప్పుడు నవ యుగానికి నాంది ప్రస్తావన జరుగుతుందని. నాన్న నా మరణానంతరం త్యాగమనే సుగుణం తర తరాలకు అందేలా చూడండి ఎలాంటి పరీక్ష సమయంలోనైనా మహత్తరమైన మానసిక దృఢత్వాన్ని సడలనీయకుండా చూసుకోమని ప్రోత్సహించాలని భగత్ సింగ్ అన్నాడని కమ్మ కోమటి నాగేశ్వరరావు అన్నారు. పిండిప్రోలు, కాకరవాయి గ్రామంలో కాగడాల ప్రదర్శన తీయడం జరిగినది ఈ కార్యక్రమంలో పి వై ఎల్ పిండిప్రోలు గ్రామ కార్యదర్శి పరికపల్లి మధు, పిండిప్రోలు గ్రామ అధ్యక్షుడు రావెళ్ల వినోద్, నాయకులు పరికపల్లి నరేష్, గోకినపల్లి నరేష్, గోకినపల్లి బోసు, నల్లగట్టు చంటి, ఊడుగుల మధు, ధనియాకుల ఉపేందర్, కాంపాటి శ్రీను, మడికంటి శంకర్, గోకనపల్లి శంకర్, సోమన్న, సన్మతరావు, పరికపల్లి సురేష్, గోకనపల్లి రాజేష్, పిడియస్ యు యువకులు రేపాకుల శ్రీకాంత్, ధనియాకుల కార్తీక్, రావిళ్ళ గురుమూర్తి, దొంతగాని మహేందర్, ఐతన బోయిన మనోజ్ కుమార్, కట్టోజ్ మహేష్, ఐఎఫ్ టుయు నాయకులు వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివ్యక్తి వైవిధ్యమే 'అనల్పం' సంకలన సారం

**ఖమ్మం కల్చరల్ మార్చ్ 24 ప్రజా జ్యోతి :** ఖమ్మం టెండర్ రూట్స్ లో ఖమ్మం ప్రముఖ కవి న్యాయవాది శేషభట్టార్ రఘు రాసిన అనల్పం పుస్తక పరిచయ లో పలువురు వక్తలు కవుల ఆత్మీయుల మధ్య కవితా సంకలన పరిచయ ఆహ్లాదంగా జరిగింది.వి ఆర్ తూములూరి అధ్యక్షత లో జరిగిన ఈ సభకు ముఖ్య అతిధిగా వరఘల శివకుమార్ మాట్లాడుతూ శేషభట్టార్ రఘు కవిత్వ లోతులు తెలిసిన మనిషి . సమర్థత వివేచన సహృదయత ఉన్న కవి.వ్యవస్థ సమస్త సంవేదనలను స్పృశించిన వాడే కవి. రఘులో వైవిధ్యమైన శిల్ప చాతుర్యం ఉన్న ప్రాచీన ఆధునిక రెండు పాయలనూ సంలీనం చేసిన విధ్వత్ కవి అని అన్నారు.కవిత్వం, కళ సమాజ ప్రయోజనం కోసం ఉండాలి అనీ మానవ సంబంధాలు కలిపి కుట్టేది కవిత్వం అని అన్నాను.ఈ సభలో విద్యావేత్త రవిమారుత్, రౌతురవి,డా. నందిగామ నిర్మల కుమారి, షుకూర్, ఫణి మాదవి, కన్నెగంటి వెంకటయ్య, శుభాషిని, పొత్తూరి సీతారామారావు. మేడగాని శేషగిరి. ఇబ్రహీం నిర్గున్ పాల్గొన్నారు



## అహంకారంతో విర్రవీగిన వాళ్ళు మాకొద్దు అభిమానంతో ఉన్న వారే ముద్దు



**కల్లూరు మార్చి 24(ప్రజాజ్యోతి):** పట్టణంలోని స్థానిక డిఎన్పి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మండల స్థాయి కాంగ్రెస్ కార్యకర్తల సమీక్ష సమావేశంలో పలువురు మండల నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ నుంచి పంచాయతీ వరకు రాబోయే అన్ని ఎన్నికల్లో నూటికి నూరు శాతం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని,గత ప్రభుత్వంలో అహంకారంతో వ్యవహరించి మా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టించి అవినీతికి పాల్పడినటువంటి నాయకుల్ని ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీలోకి తీసుకోవటానికి వీల్లేదని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పసుమర్తి చంద్రరావు,ఏనుగు సత్యంబాబు,భాగం ప్రభాకర్ చౌదరి,అత్తునూరి రంగారెడ్డి , లక్కినేని కృష్ణ,లక్కినేని రమేష్,జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్లారావు, చెన్నూరు కేవీ,పోట్రు సత్యం , పసుమర్తి మోహన్ రావు,పెద్ద బోయిన నరసింహారావు,పి. శ్రీనివాసరావు పాపబత్తిని నగేష్,యాస శ్రీకాంత్,బొడ్డు కృష్ణ,బైర్ల కాంతారావు, నల్లగట్ల పుల్లయ్య,జిల్లెల కృష్ణారెడ్డి,నోటు కృష్ణారెడ్డి, నల్లగట్ల కిషోర్,దామాల రాజు,ఇజ్జ గాని శ్రీలత,మట్ట రామకృష్ణ, భరత్,తురబ్ అలీ,ఎంపీటీసీలు మాజీ సర్పంచులు,31 గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హెూలీ పండుగ సందర్భంగా సిటీ పోలీస్ యాక్ట్ అమలు పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి మార్చి 24 ప్రజాజ్యోతి** హెూలీ సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు విధించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. హెూలి రోజున రోడ్లపై ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించిన, బైక్‌లపై తిరుగుతూ ఇతరులకు ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు. వాహనాలపై గుంపులు గుంపులుగా ప్రయాణించవద్దని, ఒకవేళ అలా ప్రయాణిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఎవరికీ ఇబ్బంది కలగకుండా హెూలీ వేడులను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, అదేవిధంగా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్లపై పరిచయం లేని వ్యక్తులపై రంగులు జల్లడం, ప్రయాణీకులపైనా, వాహనాలపై వెళ్లేవారిపైనా వారి అనుమతి లేకుండా బలవంతంగా రంగులు చల్లరాదని ఆయన తెలిపారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం లేకుండా ఉండడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆదివారం (24-03-2024) ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం (26-03-2024) ఉదయం 6:00 గంటల వరకు ఆంక్షలు అమలులో వుంటాయని తెలిపారు.

**మద్యం దుకాణాలు, బార్లు బంద్ :**

హెూలీ పండగ నేపథ్యంలో మద్యం దుకాణాలు, కల్లు కాంపౌండ్‌లు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు మూసివేయాలని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నెల 25వ తేదీన హెూలీ పండుగను పురస్కరించుకొని సోమవారం (25-03-2024)ఉదయం 6:00 గంటల నుంచి మంగళవారం (26-03-2024) ఉదయం 6:00 గంటల వరకు వైన్స్ షాపులు, బార్ అటాచ్ టూ రెస్టారెంట్‌లు, కల్లు దుకాణాలను 24 గంటల పాటు మూసివేయలని పోలీస్ కమీషనర్ సూచించారు.

## రజకుల ఆరాధ్య దైవం మడేలెయ్యా స్వామివారి ఉత్సవాలు

**ఖమ్మం మార్చ్ 24 ప్రజాజ్యోతి** రజకుల ఆరాధ్య దైవం మడేలెయ్యా స్వామివారి ఉత్సవాలు సందర్భంగా ఖమ్మం జిల్లా మూడవ పట్టణం ఉమెన్స్ కాలేజ్ వెనక భాగంలో చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద నుండి మున్నేరు బ్రిడ్జి వరకు బయలుదేరి మున్నేరు ఒడ్డున స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా రజక సంఘ నాయకులు పిల్లుట్ల కృష్ణ వచ్చి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు మామిడాల శ్రీనివాస్, మామిడాల మహేష్, మామిడాల వెంకటేశ్వర్లు , సట్టు మురళి, అక్కనపల్లి శ్రీకాంత్, కుమ్మరి కుంట్ల వంశీ , తాళ్ళురి వెంకన్న, శివ సాయి, బాతరాజు వెంకన్న, పిల్లుట్ల శ్రీనివాస్, తాళ్ళురి సత్యం, మామిడాల తిరుపతిరావు, పిల్లుట్ల వెంకన్న, గుడేపు నాగరాజు , గంధం కోట,బాతురాజు చంద్రయ్య , బాతురాజు కనకయ్య పాల్గొన్నారు.



## చర్చి నిర్మాణానికి లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



**చింతకాని మార్చి 24 (ప్రజాజ్యోతి)** మండలం పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో నిర్మిస్తున్న చర్చి నిర్మాణానికి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు అలవాల జనార్ధన్ రావు లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేసు క్రీస్తు యొక్క గొప్పతనాన్ని వివరిస్తూ ఆయన అడుగుజాడల్లో ప్రజలు నడవాలని అన్నారు మంచి చేసే ఎటువంటి పనికైనా తన యొక్క సహకారం అందిస్తానని దానికి కుల మత భేదం ఏనాడు ఉండదని తెలిపారు చర్చి నిర్మాణానికి సహాయం అందించిన అలవాల జనార్ధన కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఉండాలని చర్చి పాస్టర్ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో పాస్టర్ పీ శాంసన్,సేవకురాలు ,ఎస్బిబా,, సంఘ పెద్దలు దానియేలు ఇస్సాకు మోషే బెన్యమీను రాణి స్వరూప తదితరులు ఉన్నారు

## కృష్ణమూర్తి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నేత పొంగులేటి ప్రసాద్ రెడ్డి

**తల్లాడ, మార్చి 24 (ప్రజా జ్యోతి న్యూస్):**



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కంపూడి కృష్ణమూర్తిని ఆ పార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్యానికి గురికా వడంతో విషయం తెలుసుకున్న ప్రసాద్ రెడ్డి బిల్లుపాడు గ్రామంలో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట పార్టీ నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వరరావు, దుండేటి వీరా రెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు కె.వి, ఎర్రి నరసింహారావు, కొమ్మినేని ప్రభాకర్ రావు, తుమ్మలపల్లి రమేష్, తూము వెంకటనారాయణ, ఐలూరి బాబురెడ్డి, వెమిశెట్టి నాగన్న, భానోతు నరసింహారావు, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ యాకుబ్ పాషా, బేగ్ నాగులు మీరా, తదితరులు ఉన్నారు.

## న్యూసెన్స్ చేస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై నాగుల్ మీరా

**చింతకాని మార్చ్ 24 (ప్రజాజ్యోతి)**



ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగను జరుపుకోవాలని చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగుల్ మీరా అన్నారు. పోలీస్ ఖమ్మం కమిషనరేట్ గారి ఉత్తర్వుల ప్రకారంగా రహదారులు,బహిరంగ ప్రదేశాలలో గుర్తుతెలియని వ్యక్తులపై,వాహనాలపై రంగులు చల్లకూడదని ఓ ప్రకటనలో తెలియజేశారు. గ్రామాలలో ప్రధాన కూడళ్లలో మైకులు, డీజేలు, సౌండ్ బాక్సులు పెట్టి ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించరాదని, డీజే లకు మైకులకు అనుమతులు లేవని స్పష్టం చేశారు. బైకులపై ర్యాలీలు మరియు గుంపులు గుంపులుగా ఉండటం చేయరాదు ఎటువంటి న్యూసెన్స్ చేస్తే సహించేది లేదని నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని చింతకాని ఎస్సై హెచ్చరించారు.

## విద్యుత్ షాక్‌తో రెండు పాడి గేదెలు మృతి



**తల్లాడ, మార్చి 24 (ప్రజాజ్యోతి న్యూస్):** విద్యుత్ షాక్ తో రెండు పాడి గేదెల మృతి చెందిన సంఘటన ఆదివారం తల్లాడ మండలంలో చోటుచేసుకుంది. బిల్లుపాడు గ్రామానికి చెందిన పదిమల నరసింహారావు రెండు గేదెలు మేత కోసం గ్రామ సమీపంలోని పొలాలకు వెళ్లాయి. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తు 11 కెవి విద్యుత్ వైర్లు తెగి ఆ గేదెలపై పడటంతో రెండు గేదెలు అక్కడికక్కడే దుర్మరణం చెందాయి దీంతో బాధిత రైతు కంటపడి పెడుతూ తన జీవనాధారమైన గేదెలు మృతి చెందడంతో ప్రభుత్వం ఆదుకోవాలని, వాటి విలువ సుమారు లక్షన్నర ఉంటుందని రైతు తెలిపారు.

## మంత్రి పొంగులేటి హెూలీ శుభాకాంక్షలు

**ఖమ్మం ప్రతినిధి మార్చి 24 ప్రజా జ్యోతి**



తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా ప్రజలందరూ పండుగను ప్రశాంత వాతావరణంలో సంప్రదాయాల నడుమ, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వహించుకోవాలని సూచించారు.

### ఆయుర్వేదంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి

**మండల ఆయుర్వేద వైద్యురాలు జి. తన్మయి**



**కారేపల్లి, మార్చి 24 ప్రజాజ్యోతి:** ఆయుర్వేదంలో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని మండల ప్రభుత్వ ఆయుర్వేద వైద్యురాలు జి.తన్మయి అన్నారు. మండల పరిధిలోని సీతారాంపురంలో ఆదివారం డాక్టర్ తన్మయి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత ప్రత్యేక ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆమె గ్రామస్తులను పరీక్షించి, ఉచితంగా మందులను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయుర్వేదంలో అన్ని రకాల వ్యాధులకు మందులు ఉన్నాయని, మండల ప్రజలు ఆయుర్వేద వైద్య సేవలను వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్వాతి ,విద్య, శారద, అంగన్వాడి సూపర్వైజర్ సుభద్ర పాల్గొన్నారు.

### విహెచ్పి ఆధ్వర్యంలో తత్సంగ కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా జిల్లా సంఘటన మంత్రి చలముల వెంకటేశ్వర్లు**

**కారేపల్లి,మార్చి24, ప్రజా జ్యోతి:** విశ్వహిందూ పరిషత్ ధర్మ ప్రసార్ విభాగ్ సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం శివాల యంలో తత్సంగ కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం జిల్లా సంఘటన కార్యదర్శి చలమల వెంకటేశ్వర్లు హాజరై హిందూ ధర్మం పట్ల పాటించవలసిన నియమాలను బోధించారు. తత్సంగాలు ఎందు కు నిర్వహించుకో వాలి,వాటి యొక్క ప్రాముఖ్యతలను వివరించారు. మతమార్పిడులు,హిందూ ధర్మం యొక్క ఐక్యతను ఏవిధంగా చాటుకావాలో తెలిపి,సనాతన ధర్మంపై చక్కటి వివర్తాత్మక సందేశాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిం దూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు,సింగరేణి మండలం ధర్మ ప్రసార్ విభాగ్ సమ్మయ్య,ధర్మ ప్రసార్ విభాగ్ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.





### కారేపల్లి క్రాస్ రోడ్‌లో ముమ్మరంగా వాహనాల తనిఖీ

**కారేపల్లి, మార్చి 24 ప్రజాజ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ చెక్ పోస్ట్ వద్ద పోలీసులు ఆదివారం వాహనాలను ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో జిల్లా కలెక్టర్ విపి గౌతమ్ ఆదేశాల మేరకు వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. ఈ సందర్భంగా కారేపల్లి సిఐ బి .తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఎవరైనా 50 వేలకు పైగా నగదును తరలిస్తే, అట్టి వాహనాన్ని సీజ్ చేస్తామని తెలిపారు. అదేవిధంగా మద్యం అక్రమ రవాణా చేసేవారిపై కేసులు నమోదు తో పాటు, తరలిస్తున్న వాహనాలను కూడా సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఎన్నికలు పూర్తయ్యేంతవరకు వాహనాల తనిఖీ కొనసాగుతుందని, ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ఆయన పేర్కొన్నారు.



# పట్టుదలతోనే అనుకున్న లక్ష్యం సాధ్యం

**- చదువుతోనే ఉన్నత స్థితి - ఆనందోత్సాహాల మధ్య పూర్వ విద్యార్థుల సమ్మేళనం**

**- హాజరైన ప్రిన్సిపాల్ నామ రామారావు**



**కారేపల్లి, మార్చి 24 ప్రజాజ్యోతి :** కృషి,పట్టుదల, అంకిత భావంతో చదివితేనే అనుకున్న లక్ష్యాలను సులువుగా సాధించవచ్చని శ్రీ సరస్వతి విద్యా నిలయం ప్రిన్సిపాల్ నామ రామారావు అన్నారు. ఆదివారం కారేపల్లి మండల పరిధిలోని కామేపల్లి క్రాస్ రోడ్ లో గల శ్రీ సరస్వతి విద్యాలయంలో 2005-06 సంవత్సరంలో పదవ తరగతి చదివిన బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆనందోత్సవాల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రిన్సిపాల్ నామ రామారావు మాట్లాడుతూ శ్రీ సరస్వతీ విద్యా నిలయం స్థాపించిన నాటి నుండి తమ విద్యాలయంలో చదివిన ఎందరో విద్యార్థులు పలు ప్రభుత్వ రంగ సంస్థలలో ఉద్యోగాలు పొందారని,మరి కొంతమంది వ్యాపారాలలో స్థిరపడటం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక అవగాహన,నిబద్ధత, సమయస్ఫూర్తితో మెలిగితే జీవితం ఎంతో సంతోషదాయకంగా ఉంటుందన్నారు. చదివే సమాజానికి దిక్సూచి అని, అక్షరజ్ఞానంతోనే జీవితంలో రాణిస్తారన్నారు. అనంతరం విద్యార్థులు తమకు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను శాలువా కప్పి ఘనంగా సన్మానించి తమ విధేయతను చాటుకున్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. తొలుత తమతో పాటు చదువుకుని ఇటీవల కాలంలో అసువులు బాసిన 7మంది తమ సహచర విద్యార్థులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నామ కళావతి,శేషయ్య, నారాయణ,భాస్కర్,రమేష్, ఉపేందర్, జానీమియా, సతీష్ ,పూర్వ విద్యార్థులు నల్లమోతు వెంకటేష్, గంగాధరణి ఉపేంద్రచారి, షేక్ హైమద్ పాషా, మల్లికల్లు కృష్ణమూర్తి, అజ్మీర శంకర్,జరపల రవీందర్,నాగరాజు,మమత గిరిజ,కృష్ణవేణి,సరస్వతి , తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం



**కారేపల్లి, మార్చి24, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో గల సంత శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో ఆదివారం కన్నుల పండు వగా లక్ష్మీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. వేద పండిత మంత్రోచ్చారణ మధ్య స్వామి వారి కళ్యాణంమనంగా జరిపారు. కళ్యాణపు తంతు నిర్వహిస్తున్న అర్చకులు పలు ఉదాహరణలతో తెలిపిన ప్రవచనాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. వివాహ వేడుకల్లో నిర్వహించే విధానం ప్రతి అంశానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉన్నదని ఈ విషయాన్ని భక్తులు అర్థం చేసుకోవాలని సూచించారు. దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నల్లమోతు శేషయ్య, సిబ్బంది పగడాల మోహన్ కృష్ణ ఆధ్వర్యంలో సంత చైర్మన్ అడ్డగోడ ఐలయ్య పర్యవేక్షణలో అర్చకులు నాగ సాయి శర్మ ఈశ్వర శాస్త్రి మల్లికార్జున శాస్త్రి వాసుదేవశాస్త్రి దేవేందర్ శర్మ సోమరాజు లక్ష్మీనరసింహ వేదమంత్రాలతో వెంకటేశ్వర కళ్యాణం నిర్వహించారు. కళ్యాణం నిర్వహణ పద్ధతులను అర్చకులు వివరించడంతోపాటు స్వామి వారికి కళ్యాణ వేడుకలు దానికి గల ప్రాధాన్యత, ఆచరించాల్సిన నియమాలను సోదాహరణంగా వివరించారు. మహిళలు, దంపతులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఇష్టదైవమైన స్వామివారి వేడుకలను నిర్వహిస్తూ ఆచరిస్తారో వారి కుటుంబాలు అష్టైశ్వర్యాలతో తులతూగుతాయన్నారు. ఈ కళ్యాణ వేడుకల్లో పోతునూరి నాగేశ్వరరావు రేవతి దంపతులు శ్యామల నితిన్ స్వప్న దంపతులు తెల్దారుపల్లి వాసులు పెండ్యాల లక్ష్మీనారాయణ. నాగమణి, దంపతులు పీటలపై కూర్చుని స్వామివారి కళ్యాణ తంతును నిర్వహించారు . కళ్యాణం అనంతరం వేడుకలను తిలకించడానికి వచ్చిన భక్తులకు దేవాదాయ శాఖ నిర్వాహకులు పగడాల మోహనకృష్ణ పర్యవేక్షణలో తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో చింత సుజాత జవ్వాజి రంగయ్య హుస్సేన్ సాబ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆకలి ఆందరి గ్రూప్ ద్వారా నిత్యవసర సరుకులు పంపిణీ



**చింతకాని, మార్చి 24 (ప్రజాజ్యోతి)** చింతకాని మండలం నాగులవంచ గ్రామంలో జాన్ మియా భార్య సైదాబీ. జాన్మియాకు ఒక కాలు ప్రమాదంలో కోల్పోయిన ఉన్న ఆ కొద్ది పాటిఇల్లు అమ్మి కూతురు పెళ్లి చేసింది ఇప్పుడు తింటానికి తిండి లేని పరిస్థితిలో వున్నా అతనికి ఒక్క కుమారుడు అతను తాగి నిత్యం వారిని కొట్టడం తో వారు దిక్కుతోచని స్థితి లో సూర్య పేట గ్రామానికి చెందిన ఆయన కొన్ని నెలల క్రితం నాగులవంచ గ్రామం రావడం జరిగింది ఈ విషయం తెలుసుకున్న ఆకలి ఆందరి గ్రూప్ సభ్యులు వారికి రెండు మూడు నెలకు సరిపడా బియ్యము,కూరగాయలు, వంటనూనె పండ్లు, మరియు బట్టలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆకలి ఆందరి గ్రూప్ సభ్యులు మాట్లాడుతూ, వీరి పరిస్థితి మా దృష్టిలోకి రాగానే చాలా బాధేసింది గ్రూప్లో సభ్యులందరితో చర్చించి గ్రూప్ అడ్మిన్ గారునిర్ణయం తీసుకున్నారు ఈ గ్రూపు రెండు తెలుగు రాష్ట్రాలలో నిరుపేదలకు సహాయం చేస్తూ ముందుకు వెళుతుందని ఇప్పటికే మూడు సంవత్సరాలు వెళ్ళి నాలుగు సంవత్సరం నడుస్తుంది ప్రతి నెల మిస్సవకుండా ఎండిన డొక్కలకు కాసిన్ని మెతుకులందిస్తుందనిదీనికి గల కారణం గ్రూప్ లోనికి వచ్చి ప్రతి నెల వారికీ తోచిన సహాయం ఇవ్వడం జరుగుతుంది.